www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -241 గురువారం 4 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

**బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం**

**కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి**

బస్తర్ **డిసెంబర్ 3ప్రజావినికిడి,**
ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.



# మరో 40 వేల ఉద్యోగాలిస్తాం

**ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం**

**హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు**

**తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం**

**ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం**

**హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**

సిద్దిపేట,**డిసెంబర్ 3ప్రజావినికిడి,** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



## సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

**విపక్షాల ఆందోళన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**

**ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**ఈ యాప్ ద్వారా ఫోన్‌లలోని వ్యక్తిగత గోప్యతకు భంగమన్న విపక్షాలు**

**డిసెంబర్ 3ప్రజావినికిడి,**
మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.
కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో మిగతా 2లో...




## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

**అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్**



**డిసెంబర్ 3ప్రజావినికిడి,**
నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్ పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతా 2లో...



## విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

**అమాడియస్ సాఫ్ట్‌వేర్ గ్లిచ్‌తో ఎయిర్‌పోర్టుల్లో జాప్యం**

**45 నిమిషాల పాటు నిలిచిపోయిన చెక్-ఇన్ సేవలు**

విమానయాన రంగానికి డిజిటల్ వెన్నెముక లాంటిది ఈ సాఫ్ట్‌వేర్
ఓ ప్రధాన విమానయాన సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో కేవలం 45 నిమిషాల పాటు తలెత్తిన సాంకేతిక లోపం (గ్లిచ్) విమానాశ్రయాల్లో గందరగోళానికి దారితీసింది. చెక్-ఇన్ ప్రక్రియలు నెమ్మదించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సిస్టమ్ స్థిరంగా ఉందని, విమానాలు షెడ్యూల్ ప్రకారమేమిగతా 2లో...

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**


2లో.

## రైతులకు భూధార్ కార్డులు

**స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పంపిణీ**

**పైలట్ ప్రాజెక్టు కింద 5 గ్రామాల ఎంపిక**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

హైదరాబాద్**డిసెంబర్ 3ప్రజావినికిడి,**
స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతులకు భూధార్ కార్డులను పంపిణీ చేస్తామని రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. తొలుత నక్షా లేని ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామని అన్నారు. ఆ గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులతోపాటు సరిహద్దులు, కొత్త సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ




2లో.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

**విద్యార్థుల ఆందోళన కనువిప్పు కావాలి**


**సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**

**డిసెంబర్ 3ప్రజావినికిడి,**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజాగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు మిగతా 2లో...




## ఇకమహానరగంగా హైదరాబాద్

**జిహెచ్ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం**

**మున్సిపల్ రికార్డులను స్వాధీనం**

**సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ**


2లో.

## రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

**రైతన్నకు అండగా ఉండడమే మా విధానం**


**నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు**

**గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం**

**వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు**

**నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు**

కాకినాడ,**డిసెంబర్ 3ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.మిగతా 2లో...



# దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాదారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

# సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

## వలసలపై ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు

## ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ...

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కావాలని ప్రధానిని వారు సాదరంగా ఆహ్వానించారు.
అంతకుముందు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా మరికొందరు కేంద్ర మంత్రులను, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిసి సదస్సుకు ఆహ్వానించనున్నారు.కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన రేవంత్ రెడ్డి, గ్లోబల్ సమిట్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటేలా ఈ సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

# ఇకమహానరగంగా హైదరాబాద్

**హైదరాబాద్,డిసెంబర్ 3ప్రజావినికిడి,** ):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల పక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

# విమానయాన రంగాన్ని కుదిపేసిన టెక్ గ్లిచ్..

(మొదటి పేజీ తరువాయి)

నడుస్తున్నాయని ఎయిర్ ఇండియా తర్వాత ధ్రువీకరించింది.విమానయాన పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించే 'అమాడియస్' అనే సాఫ్ట్‌వేర్‌లోనే ఈ సమస్య తలెత్తినట్లు విమానయాన సంస్థలు తెలిపాయి. ప్రపంచంలోని అతిపెద్ద ట్రావెల్-టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లలో అమాడియస్ ఒకటి. టికెట్ బుకింగ్, చెక్-ఇన్, సీట్ల కేటాయింపు, బోర్డింగ్, డిపార్చర్ కంట్రోల్ వరకు అన్ని కీలక కార్యకలాపాలను నిర్వహించడానికి విమానయాన సంస్థలు దీనిపైనే ఆధారపడతాయి. ఇది విమానయాన సంస్థలకు ఒక డిజిటల్ వెన్నెముక లాంటిది.ప్రక్రియపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి సమస్య పరిష్కారమైనప్పటికీ, ఆధునిక విమాన ప్రయాణాలు ఇలాంటి సంక్లిష్ట టెక్నాలజీపై ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది.

# రైతులకు భూధార్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో రెండేండ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తెచ్చామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేండ్లలో పునర్నిర్మించామని అన్నారు. భూహక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల సంస్కరణలను అమలు చేశామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.
విదేశీ సంస్థ రూపొందించిన ధరణి పోర్టల్ యాప్‌ను బంగాళాఖాతంలో వేశామని స్పష్టం చేశారు. దాని స్థానంలో జనవరి నాటికి భూభారతి కొత్త యాప్‌ను తెస్తామనీ, ఇందుకు సంబంధించి ఎన్ఐసీ కసరత్తు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో 413 గ్రామాల్లోని భూములకు నక్షాలు లేవని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఐదు గ్రామాలను ఎంపిక చేశామనీ, నక్షాలతోపాటు భూమికి సరిహద్దులు, సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. ఆయా గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులను సిద్ధం చేశామనీ, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తారని చెప్పారు. పట్టణాల్లో ఉన్న వాటిని తీసేస్తే మిగిలిన 373 గ్రామాల్లో రెండో విడతలో భూధార్ కార్డుల పంపిణీ చేపడతామని అన్నారు. మూడో విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున వివాదం లేకుండా అభద్రత లేకుండా భూభారతి చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఆ తర్వాత అన్ని గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులిస్తామని చెప్పారు. ఆలస్యమైనా పారదర్శకంగా ఈ ప్రక్రియను చేపడతామని అన్నారు.

# మరో 40 వేల ఉద్యోగాలిస్తాం

అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

### విద్యార్థుల ఆందోళన కనువిప్పు కావాలి

### సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 3ప్రజావినికిడి,**
మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు




**డిసెంబర్ 3ప్రజావినికిడి,):** క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని






చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు దయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 4 డిసెంబర్ 2025

# కమ్ముకున్న మంచు దుప్పటి




బుదవారం ఉదయం తెల్లవారుజాము నుండి పొగమంచ్చు కమ్ముకుంది 163,వ జాతీయ రహదారి పైత తెలంగాణ చత్తీస్ఘడ్ మద్య ఈ పొగమంచ్చు కమ్ముకుంది వాహనదారులు ఉదయం 6:30,గంటల సమయంలో కూడా లైట్లు వేసుకొని వెళ్ళవలసి పరిస్థితి ఏర్పడింది.

-వాజేడు నవంబర్ 4,ప్రజావినికిడి

# పల్లెల్లో పదవుల సందడి

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 4,** మండలంలో మూడో విడత ఎన్నికలు కావడంతో సర్పంచ్ పదవుల కోసం యువకులు పోటిపడుతున్నారు ములుగు జిల్లా వాజేడు మండలంలో మూడో విడత ఎన్నికలకు నామినేషన్ల పక్రియ బుధవారం మొదలు కావడంతో ఆశ హావులు పోటిపడి సర్పంచ్ వార్డు సభ్యులు నామినేషన్లు వెస్తున్నారు. గెలుపోటములు కోసం వేసిచూడాలి. ప్రదానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మద్య పోటీ కొనసాగుతుంది ఏది ఏమైనా చివరివరకు వేసి చూద్దాం



## వాజేడులో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ప్రజావినికిడి,(వాజేడు):** వాజేడు మండలంలోని వాజేడు నాగారం ఐఈఆర్పి,ఇక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్ నందు డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులందరినీ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని వారికి స్కాలర్ షిప్స్, సదరన్ క్యాంపులు నిర్వహించే సమయంలో స్లాట్ లో బుక్ చేసుకొని సదరన్ సర్టిఫికెట్లను పొంది తగిన సందర్భాల్లో వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. అలింకో కంపెనీ వారు డిస్ట్రిక్ట్ లెవెల్ మెడికల్ క్యాంపు నిర్వహించి పదిమంది దివ్యాంగు విద్యార్థులను గుర్తించి పరికరాలను ఇచ్చుటకు నిర్ధారించి. ఇతర సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్, ఉపాధ్యాయులు శిరీష, గని,ఐఈఆర్పి దుర్గానంద్,స్పెషల్ ఎడ్యుకేటర్ లక్ష్మి తల్లితండ్రులు విద్యార్థులు హాజరైయ్యారు.

## పల్లె పల్లెకు ప్రగతి వెలుగులు నా హామీ..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**గ్రామాల్లో మంచివారిని సర్పంచులుగా ఎన్నుకోండి.. ఏకగ్రీవం.. అభినందనీయం..**

**కలిసి పని చేస్తే గ్రామాల అభివృద్ధి.. పార్టీలకు అతీతంగా నిర్ణయం హర్షనీయం..**

**అయ్యవారిపల్లి అభివృద్ధికి కృషి చేస్తా.. మా పార్టీ బలపరిచిన సర్పంచులను గెలిపించండి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఎన్ని పార్టీలు ఉన్నా అందరూ ఒక వేదిక మీదకు వచ్చి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తలచి ఏకగ్రీవం వైపు అడుగులు వేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం కావడంతో బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో సర్పంచ్ గా ఎన్నికైన గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడుతూ,ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఎలాంటి ప్రలోభాలకు ఆస్కారం కలిగించకుండా ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఉపసంహరించుకున్న అభ్యర్థులు, సహకరించిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని 153 పంచాయతీలలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరగడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ,స్క్రూటీని, ఉపసంహరణల కార్యక్రమాలు పూర్తయ్యాయని,ఇక మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికలు కూడా అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేగా పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు తుందని,గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ బలపరిచిన వారు అదే విధంగా మంచి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## యువశక్తిని చంపేస్తారా..
## హత్యా రాజకీయాలు చేస్తారా..

**ఆవుల శేఖర్ మృతి పై విచారణ జరిపించాలి.. యువతను రాజకీయాల వైపు ప్రోత్సహించాలి..**

**షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..**

**దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా ఎంపీ డీకే అరుణ,తాను డీసీపీని,రైల్వే పోలీసులను కోరాను**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** యువశక్తి రాజకీయాల్లో ఉంటే గ్రామీణ స్థాయిలో ప్రగతి జరుగుతుంది. అలాంటి యువశక్తిని ప్రోత్సహించాల్సింది పోయి బెదిరింపులతో పొట్టన పెట్టుకోవడం దారుణమని షాద్ నగర్ బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ మరణం పై అయిన స్పందించారు.అతని మృతదేహాన్ని పాలమూరు జిల్లా హాస్పిటల్ మార్చ్యురులో చూసి చూసి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ బిజెపి మద్దతుతో ఆవ శేఖర్ గ్రామంలోని నాలుగో వార్డ్ నుంచి పోటీ చేయాలనుకున్నాడని, కానీ అదే వార్డు నుంచి పోటీ చేస్తున్న కంది యాదయ్య గౌడ్ అనే వ్యక్తి బెదిరింపులకు తట్టుకోలేకనే అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని ఆయన వివరించారు. ఇటీవలనే తాను గ్రామానికి వచ్చానని ఇక్కడ పరిస్థితిని పరిశీలించి నాయకులతో మాట్లాడానని అన్నారు.అంతలోనే ఇలాంటి దారుణం జరగడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.చిన్న వయసులో రాజకీయాల వైపు ఆకర్షితుడై డబ్బులకు లొంగకుండా నాయకుడిగా ఎదగాలనుకున్న 24 ఏళ్ల యువకుడిని తమ రాజకీయాల కోసం పొట్టన పెట్టుకోవడం ఘోరమన్నారు. నాయకులు యువతను రాజకీయాల్లోకి రానీయకుండా తాము మాత్రమే ఏలాలనుకోవడం న్యాయం కాదన్నారు. పార్టీలు ఏవైనా యువతను స్వచ్ఛందంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఆయా పార్టీల అగ్ర నాయకులపై ఉందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా ఎంపీ డీకే అరుణ,తాను డీసీపీని,రైల్వే పోలీసులను కోరమన్నారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేదాకా మృతుని కుటుంబ సభ్యులకు బిజెపి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి వెంటనే
# క్షమాపణ చెప్పాలి

**సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరచడం ఫ్యాషన్ అయింది.**

**బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి.**



**ప్రజావినికిడి,(మెట్టుగూడ):**హిందూ దేవి దేవతలపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని హిందువులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఓబిసి మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ఆది నుండి కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన దేశద్రోహపు చర్యల గురించి మాట్లాడకుండా హిందూమతంలో పెండ్లి కానోల్లకు ఒక దేవుడు మందు తాగే వాళ్లకు ఎల్లమ్మ, పోచమ్మ రెండు పెళ్లిళ్లు చేసుకుంటునోళ్లకు మరో దేవుడు కల్లు,కోడి తినేటటువంటి వాల్లకు ఇంకో దేవుడు అంటూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడి కాంగ్రెస్ అంటే ఎంఐఎం ఎంఐఎం అంటే కాంగ్రెస్ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. హిందువుల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గొడ్డు మాంసం,పంది మాంసం తినే వారి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు.హిందూ సంప్రదాయ పెళ్లిల్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చారు ఔరత్ చాలిస్ బచ్చే వాళ్ల గురించి మరియు స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని ప్రోత్సహించి కాంట్రాక్టు వివాహాలు చేసుకునే మతాల గురించి ఎందుకు మాట్లాడలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.గతంలో పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసవాదులని అందుకే త్రిశూలం,శంకు,చక్రం, ఖడ్గం లాంటి ఆయుధాలు కలిగి ఉన్నారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు మరచిపోకముందే ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కేవలం ఓటు బ్యాంకు కోసమేనని అన్నారు. గత ముఖ్యమంత్రి హిందూ గాల్లు, బొందుగాల్లు అన్నందుకు హిందువులు బొంద పెట్టారని హిందువులు సౌమ్యులు అమాయకులు అని ఏది మాట్లాడిన చెల్లుతుందని రేవంత్ రెడ్డి భావిస్తే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పాతాళంలో బొంద పెడతారని అన్నారు. హిందువులకు 33 కోట్ల దేవతలు ఎందుకని ప్రశ్నించిన ముఖ్యమంత్రి ప్రపంచ జనాభా 33 కోట్లు ఉన్నప్పుడు ప్రతి మానవుడిని మాధవుడిగా భావించి నప్పుడు ప్రతి ఒక్కరిలో దేవుడు ఉన్నాడని ఆనాటి ఆధ్యాత్మికవేత్తలు సూచించారని తెలుసుకోవాలని అన్నారు.

# బిజెపి నేతలను ముట్టుకుంటే ఖబర్దార్..

**ఆవ శేఖర్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి..**

**లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఈనెల12 నుంచి ఆందోళనలు..**

**మృతుడి అంత్యక్రియలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్..**

**మంత్రులు, ఎమ్మెల్యేల అండతో ఎన్నికల్లో రెచ్చిపోతే ఊరుకోం..**

**కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలకు బీజేపీ హెచ్చరిక..**

**శేఖర్ మృతికి కారకులైన వారినీ జైలుకు పంపాలి..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అభ్యర్థులకు అదృష్టం ఉంటే పదవులు వరిస్తాయి..ప్రజల ఆశీస్సులు ఉంటే గెలుపు వస్తుంది.. అంతేకానీ రాబోయే ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అండ చూసుకొని పోటీని అడ్డుకుంటే ఖబడ్దార్.. బిజెపి నాయకులను ఎవరు టచ్ చేసినా చూస్తూ ఊరుకునేది లేదు..అంటూ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో బిజెపి తరఫున నాలుగవ వార్డు నుంచి పోటీ చేస్తున్న ఆవ శేఖర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో బుధవారం గ్రామానికి వెళ్లిన జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,స్థానిక బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,యువనేత వంశీకృష్ణ,పట్టణ అధ్యక్షుడు కొరముని హరి భూషణ్, సుధాకరప్ప తదితరులు మృతుడి అంత్యక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాద్ నగర్ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ లు దుర్మార్గంతో వ్యవహరిస్తూ యువకులను రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నాయని అన్నారు. ఇకముందు ఇలాంటివి పునరావృతం అయితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఆవ శేఖర్ కట్టర్ బిజెపి నాయకుడిగా ఉంటూ గ్రామంలో బిజెపికి వెలుగులు పంచాలని ప్రయత్నించాడని, అలాంటి వ్యక్తిపై ఒత్తిడి తెచ్చి అతని మరణానికి కొందరు కారణమయ్యారని ఆరోపించారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి అలాంటి వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వారిపై కఠినమైన కేసు పెట్టి వెంటనే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.ఎన్నికలు ఉన్నందున ఈనెల 11 వరకు పోలీసులకు డెడ్లైన్ పెడుతున్నామని, ఈలోపు నిందితులెవరో, మరణానికి కారణం ఏమిటో తేల్చకపోతే 12వ తేదీ నుంచి పోలీస్ స్టేషన్ల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఆవ శేఖర్ కు న్యాయం చేసేందుకు రోడ్ ఎక్కాల్సి వస్తుందని అన్నారు. దురదృష్టకరమైన ఈ సంఘటన బిజెపిని దిగ్భ్రాంతికి గురిచేసిందని, భవిష్యత్తులో ఇలాంటివి చోటు చేసుకోకుండా బిజెపి నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వంశీకృష్ణ, సుధాకర్ అప్ప, కొరముని హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులు, ఒత్తిళ్లు,అనూహ్య దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

### షాద్ నగర్ పట్టణ బిజెపి అధ్యక్షులు కోరమోని హరిభూషణ్ పటేల్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నిన్న కంసాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటన తెలంగాణ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరినీ తీవ్ర విషాదంలో ముంచింది. మన బీజేపీ కార్యకర్త, వార్డు మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ వేసి గౌరవప్రదంగా ప్రచారం నిర్వహిస్తున్న ఆవ శేఖర్ పలు రోజులుగా మానసిక ఒత్తిడి,బెదిరింపులు ఎదుర్కొంటున్నారన్న సమాచారం మాకు అందింది.నిన్న అకస్మాత్తుగా కనిపించకుండా పోయిన ఆవ శేఖర్ రాత్రి రైల్వే పట్టాల వద్ద మృతదేహంగా కనబడటం పార్టీకి, గ్రామస్తులకు,కుటుంబ సభ్యులకు తీవ్ర ఆందోళనకారకంగా మారింది.రైల్వే పోలీసులు శేఖర్ మృతదేహాన్ని మహబూబ్ నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈ సంఘటన బీజేపీ కార్యకర్తల భద్రతపై రాష్ట్రంలో ఆందోళనకర ప్రశ్నలను లేవనెత్తుతోంది.దేశ అభ్యున్నతికి,ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసే పార్టీ కార్యకర్తలపై ఇలాంటి బెదిరింపులు, ఒత్తిళు ్ల,అనూహ్య దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

ఈ బాధాకర సమయంలోఆవ శేఖర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం.ఆయన కుటుంబానికి అండగా నిలవడం,ధైర్యం చెప్పడం మనందరి బాధ్యత.ఇది కేవలం ఒక గ్రామంలోని కార్యకర్తను కోల్పోవడం కాదుఇది తెలంగాణ బీజేపీకి విలువైన ధైర్యవంతమైన కార్యకర్తను కోల్పోవడమే.ఆవ శేఖర్ అంత్యక్రియలకు, కుటుంబానికి ఆదరణగా నిలవడానికి బీజేపీ రాష్ట్ర,జిల్లా, మండల,స్థానిక నాయకులు హాజరవుతారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొంటున్నారు.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఏ కులం కోసం కాదు,ఏ మతం కోసం కాదు,ఏ ప్రాంతీయ స్వార్థం కోసం కాదు.దేశం కోసం,ప్రజల కోసం, అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిలబడే వ్యక్తులు.ఇలాంటి నిబద్ధత కలిగిన కార్యకర్తలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి, రాష్ట్రానికి, దేశానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.ఆవ శేఖర్ మృతికి కారణమైన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో జరుగుతున్న ఈ దౌర్జన్యాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది.రాష్ట్ర పోలీసు శాఖఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండాపూర్తిగా నిష్పాక్షికంగాన్యాయపరంగా ఈ ఘటనపై దర్యాప్తు జరిపి ఆవ శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాం.ఇలాంటి చర్యలు భవిష్యత్తులో తెలంగాణలోని ఏ బీజేపీ కార్యకర్తపై కూడా జరిగే ధైర్యం ఎవరికీ రాకుండా ప్రభుత్వం,పోలీసులు దృఢంగా వ్యవహరించాలనే డిమాండ్ చేస్తున్నాం. కార్యకర్తలే ఈ దేశానికి కవచయివారిని రక్షించడం ప్రభుత్వ, సమాజ, వ్యవస్థల మొదటి బాధ్యత.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నాటకీయ పరిణామాలతో అట్టుడుకుతున్న కంసాన్ పల్లి..

## ఆవశేఖర్ మృతికి కారకులు ఎవరు..?

**సంచలనం రేకెత్తిస్తున్న కంసాన్ పల్లి రాజకీయం..**

**ఆవశేఖర్ ను బెదిరించింది ఎవరు..?**

**శేఖర్ మృతి వెనుక పరస్పర ఆరోపణల పర్వం..**

**శేఖర్ ను బెదిరించారని చెబుతున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు..**

**ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్..**

**రాజకీయంగా ఎదుర్కోలేక తనపై ఆరోపణలు చేస్తున్నారంటూ కంది యాదయ్య గౌడ్ మీడియా ప్రకటన..**

**శేఖర్ కు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో చక్కర్లు..**

**శేఖర్ ను ఫామ్ హౌస్ కు గత రాత్రి పిలిపించుకున్న కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి హస్తముందంటూ ఆరోపణలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేసిన ఓ వార్డు అభ్యర్థి మృతి అనుమానాస్పదంగా మారడంతో నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ సంచలనం రేకెత్తిస్తుంది.
కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మద్దతుదారుడు ఆవశేఖర్ అనే యువకుడు నాలుగో వార్డుకు నామినేషన్ వేశాడు.అయితే అతని నామినేషన్ను ఉపసంహరించుకోవాలని గ్రామానికి చెందిన కొంతమంది తనపై ఒత్తిడి తెచ్చారని బెదిరింపులకు దిగారని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండడంతో కథ మలుపు తిరిగింది. అంతకుముందు శేఖర్ మాట్లాడిన ఆడియోలో తనను బెదిరిస్తున్నారని నామినేషన్ ఉపసంహరించుకోవాలని చెబుతున్నారని చెబుతున్న ఆడియో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.
ఈ నేపథ్యంలో రాత్రి 11 గంటల సమయంలో చిలకమర్రి రైల్వే పట్టాల వద్ద శేఖర్ మృతదేహం కనిపించడంతో గ్రామంలో అలజడి మొదలైంది.రైల్వే పోలీసులు పట్టాలపై దొరికిన బృదేహాన్ని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ దని చెప్పడంతో గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయి. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్ మరి కొంతమంది బెదిరించారంటూ గ్రామానికి చెందిన మరి కొంతమంది మీడియా ముందు చెప్పడంతో సంచలనం రేకెత్తించింది.అయితే ఈ అంశంపై కంది యాదయ్య గౌడ్ మీడియా ముందు స్పందించారు తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనకు అడ్డొస్తున్నాడన్న కక్షతో అమాయకపు వ్యక్తిని బలిపశువు చేసిన కొంతమంది కాంగ్రెస్ నాయకుల తీరు గురించి ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు నాలుగో వార్డ్ బిజెపి అభ్యర్థి ఆవశేఖర్ మృతికి కారకుడు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి అంటూ అతను గత రాత్రి శేఖర్ ను తన ఫామ్ హౌస్ కు పిలిపించుకున్నాడు అంటూ మీడియా ప్రకటన విడుదల చేశారు.ఆవ శేఖర్ ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని దీనిపై పూర్తి విచారణ జరపాలని కంది యాదయ్య గౌడ్ మీడియా ప్రకటనలో పేర్కొన్నారు.దీంతో టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల వాడి వేడి విమర్శలు తెరపైకి వస్తున్నాయి.శేఖర్ మృతికి మేము కారణం కాదు అంటే మేము కారణం కాదు అంటూ పరస్పర ఆరోపణలు గుప్పించుకుంటున్నారుశేఖర్ బలహీనతను కొందరు ఆసరాగా చేసుకొని అతని నామినేషన్ నుండి విత్ డ్రా చేసుకోవడానికి బెదిరింపులకు దిగారు అన్నది మాత్రం వాస్తవం కానీ ఆ బెదిరించింది ఎవరు? ఏం కథ అన్నది పోలీసులు తేల్చాల్సి ఉంది.శేఖర్ మృతితో గ్రామంలో ఉద్విగ్న, ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.శేఖర్ మృతికి కారకులు ఎవరైనా ఉంటారు అసలు శేఖర్ ను కిడ్నాప్ చేశారని మరికొందరు అంటున్నారు.నిన్న శేఖర్ ను ఎవరు పిలిచి తీసుకువెళ్లారు ఎక్కడికి తీసుకువెళ్లారు.అక్కడ ఏం జరిగింది? అతను రైల్వే పట్టాలపై ఎలా వచ్చాడు..? శేఖర్ ది హత్య లేక ఆత్మహత్య? కూడా పోలీసులు నిర్ధారించాల్సిన అవసరం ఉంది.శేఖర్ మృతదేహం ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీలో ఉంది.గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర అగ్రహావేశాలతో ఉన్నారు. రాజకీయాలు ఉంటాయి కానీ ఇలాంటి బెదిరింపులు బ్లాక్మెయిలింగ్ లు సరికావని చెబుతున్నారు. వాస్తవాలు నిగ్గు తేల్చాల్సి ఉంది. ఇదిలా ఉండగా యాదయ్య గౌడ్ ఇచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా స్టేట్మెంట్లో బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కూడా టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కే మద్దతు తెలిపాలని చెప్పినట్లు యాదయ్య గౌడ్ ప్రకటించిన వీడియో కూడా హల్చల్ చేస్తుంది.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఎమ్మెల్యే శంకర్ కు ఆహ్వానం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఈనెల 6న షాద్ నగర్ మున్సిపాలిటీలోని బృందావన్ కాలనీలో జరిగే పడిపూజకు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్ర%శీ%ధాలయ కమిటీ డైరెక్టర్ రాజేష్ (లడ్డు), దేవవత్ నరేష్ నాయక్,పులిమామిడి శశి వర్ధన్ గౌడ్, అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కార్యక్రమానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## అమర వీరుడా నీకు వందనం..

**తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. వెంకట్రాంరెడ్డి..**

**తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ శ్రీకాంత్ చారికి రుణ పడి ఉంటుంది..**

**షాద్ నగర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కీశే. కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కీర్తిశేషులు కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తా లో శ్రీకాంతాచారి చిత్రపటానికి
ఫరూఖ్ నగర్ మండల మాజి జెడ్పీటీసీ సభ్యుడు,తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు



పత్రాలు, ప్లాట్లు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ పైనా నమ్మకంతో ఉన్నారు కావున ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రినీ సంప్రదించి ఉద్యమకారులకు న్యాయం చేయగలరనీ ఈ సందర్భంగా కోరారు.శ్రీకాంత్ చారి అమర్ హై అంటూ పెద్ద ఎత్తున ఉద్యమకారులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో
తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు దొడ్డి రవీందర్,నేతలు రవి కుమార్ గౌడ్,అదెట్ల రాజు,మేకల వెంకటేష్,రావుఫ్, రాఘవేందర్,చందన వెల్లి మల్లేష్ ,మోటే శ్రీనివాస్,మధసి కుర్వ సంఘం నేత డాక్టర్ విఠల్,సింగ పాగ శివ కుమార్,శేఖర్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు రామ్ రామ్ బియ్యా..!

**అయోధ్య పూర్ తాండ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు నాయక్ రాజీనామా**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోని అయోధ్య పూర్ తాండ గ్రామపంచాయతీ భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు గ్రామ అధ్యక్షుడు సలావత్ నర్సింలు నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సలావత్ నర్సింలు నాయక్ తదితర గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో పలువురు అయోధ్య పూర్ తాండ వాసులు సలావత్ నర్సింలు నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి నుండి ఈనాటి వరకు వారికి వెన్నంటే ఉంటుందని అన్నారు. గత పదేళ్ల ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక గిరిజనులను పట్టించుకోలేదని తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసి వారికి పాలనాపరమైన వనరులు చేకూర్చలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడికి గిరిజనులకు విధేయతగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్ గోపాల్ నాయక్, నర్సింలు నాయక్, తావు నాయక్,రెడ్డి నాయక్,శ్రీను నాయక్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, గణేష్,శ్రీకాంత్ నాయక్,సునీల్ నాయక్,ఎస్ రాజు నాయక్,లింబియా నాయక్,అరుణ్, సురేష్,నర్సింహ, గణేష్,జే రవి,శంకర్, సతీష్ నాయక్,శంకర్ గణేష్,గోవింద్, రాజేష్,శ్రీను,రాము సేవ్య,రెడ్యా,జే గణేష్, గణేష్,వెంకటేష్, సుధీర్,రెడ్యా,గోవింద్, రవి,జే రెడ్యా నాయక్, బాబు నాయక్, గ్రామపంచాయతీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుండిగల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
ఒక ఉన్నత ముఖ్యమంత్రి స్థానంలో ఉండి హిందూ దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలు గాయపరచిన సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే దేశానికి హిందూ ధర్మానికి



వెతిరేకంగా పనిచేస్తారు కాంగ్రెస్ పార్టీలో కింద స్థాయి హిందూ నాయకులు కార్యకర్తలు ఒకసారి ఆలోచన చేయండి భారత సంస్కృతి ని ఆచారాలను పాటించని అదేవిధంగా ఎల్లప్పుడూ అవమానించే ఇలాంటి పార్టీ ఈ దేశం కు అవసరమా అని దుయ్య బట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,గోనె మల్లారెడ్డి,ఏ మల్లేష్ యాదవ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డి.సీతారాంరెడ్డి,నర్సింగ్ రావ్,అతీష్ బాబు,వెంకటేశ్వరనాయక్,శ్రీనివాస్ యాదవ్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పంచాయతీ ఎన్నికలు..

**షాద్ నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ - నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పలు గ్రామాల పర్యటన..**








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామాల్లో పూర్తిస్థాయిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. బుధవారం ఫరుక్ నగర్ మండలం భీమవరం క్లస్టర్ ను ఎసిపి సందర్శించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ గురించి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నిశాంత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అయ్యవారిపల్లి సర్పంచ్ ఏకగ్రీవ విషయాన్ని అడిగి తెలుసుకోగా మిగతా వివరాలను కూడా వారి నుండి సేకరించారు.ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియ ముగిసింది కాబట్టి ఇక జరగబోయే ఎన్నికల సందర్భంగా ప్రచారం తదితర ఎన్నికల విషయంలో పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఏసీపీ లక్ష్మీనారాయణ వెల్లడించారు.స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు కూడా మోహరించి ఉన్నాయని ఎన్నికలు సజావుగా జరిపేందుకు పూర్తి ప్రణాళిక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సున్నితమైన గ్రామాలపై పోలీస్ నజర్ ఉంటుందని తెలిపారు.ఎన్నికల్లో శాంతిభద్రతలకు వివాదం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

## నాయకుడిని కాదు సేవకుడిని...

**డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధి**

**సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా.. కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బుధవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అలాగే సచివాలయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార సభ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది.
ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు అదేవిధంగా సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనముకు నూతన రంగులు వేయించాలని కోరిన వెంటనే నూతన రంగులు కార్పొరేటర్ సొంత నిధుల్లో నుంచి వేయించినందుకు అలాగే కాలనీలో నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు సీనియర్




సిటిజన్స్ ఫోరం సభ్యులు మరియు సంక్షేమ సంఘం సభ్యులు గౌరవ కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అనంతరం కాలనీలో కొంతమేర భూగర్భ డ్రైనేజ్ మరమతు పనులు, మరికొన్ని రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధికి అలాగే సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు బసవయ్య, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, అసోసియేషన్ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కూర్మారావు,
సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నరసరాజు, కాలనీ ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి మరియు కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, సంక్షేమ సంఘం సభ్యులు,సొసైటీ సభ్యులు,మహిళా సోదరీమణులు, మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,పవన్ రెడ్డి, నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి,ఇప్ప నరసింహారెడ్డి,సుధీర్, మధుసూదన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శేఖర్ ను ఇద్దరు బైక్ పై ఎక్కించుకొని వెళ్లారు..

**- ప్రత్యక్ష సాక్షి శేఖర్ తల్లి కవిత**

**కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య దీనికి కారణం**

**- శేఖర్ తండ్రి ఆవ వెంకటయ్య వెల్లడి**

**కంది యాదయ్య గౌడ్ బెదిరించడంతోనే నా తమ్ముడు చనిపోయాడు**

**- శేఖర్ సోదరుడు బాలరాజ్**

**యాదయ్య గౌడ్ అరాచకాలు ఎక్కువే**

**- గ్రామ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి**

**కంది యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడని నాతో శేఖర్ చెప్పాడు**

**- మరో ప్రత్యక్ష సాక్షి గ్రామస్థుడు చేన్నయ్య**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
శేఖర్ ను ఇద్దరూ బైక్ పై ఎక్కించుకొని వెళ్లారు..ఆ తర్వాత శేఖర్ తిరిగి రాలేదు రాత్రి శేఖర్ చనిపోయాడని చెప్పారని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆవశేఖర్ తల్లి కవిత ఆవేదన వ్యక్తం చేశారు.ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు.తన కొడుకు శేఖర్ ను పోటీ నుండి తప్పుకోవాలని టిఆర్ఎస్ వాళ్ళు వచ్చి బలవంత పెట్టారని ఒక లక్ష రూపాయలు ఇస్తాము పక్కకు తప్పుకోవాలని చెప్పారని దానికి శేఖర్ ఒప్పుకోలేదని కవిత తెలిపారు.మళ్లీ వాళ్లే వచ్చి నీకు ఓట్లు రావు పక్కకు తప్పుకోవాలని చెప్పినట్లు కవిత చెప్పారు.10 ఓట్లు వచ్చిన సరే ఓడిపోయినా సరే రాజీ పడనని శేఖర్ చెప్పాడని అయితే దీనికి రాజకీయ వచ్చిన వాళ్ళు టిఆర్ఎస్ నాయకులు ఇంత జిద్దు పడితే నీ సంగతి చూస్తామని తన ముందరే బెదిరించారని తల్లి కవిత ఆరోపించారు. తన కొడుకు మృతి ఎలా జరిగిందో దీని కారణమైన వారికి కూడా అలాంటి చావే రావాలని ఆమె మీడియాతో పేర్కొంది.

### కంది యాదయ్య గౌడ్ కారణం

తన కొడుకు శేఖర్ మృతికి గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య కారణమని మృతుడు శేఖర్ తండ్రి ఆవ వెంకటయ్య మీడియాకు తెలిపారు. తన కొడుకు శేఖర్ మా కుటుంబానికి తెలియకుండానే నామినేషన్ వేశాడని గ్రామంలో టీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు చెబితేనే తమక విషయం తెలిసిందని వెంకటయ్య పేర్కొన్నారు.గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ తన కుమారుని వేధించాడని నామినేషన్ వెనక్కి తీసుకోవాలని బెదిరించాలని తండ్రి వెంకటయ్య వాపోయాడు.దీనికి కారణం కంది యాదయ్య గౌడ్ అతని అనుచరులు అని పేర్కొన్నారు.



### నా తమ్ముడు అందుకే చనిపోయాడు

శేఖర్ నా తమ్ముడని గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య బెదిరింపులతోని చనిపోయాడని ఈ విషయం తనకు స్వయంగా శేఖర్ ఫోన్ చేసి చెప్పాడని అతని సోదరుడు బాలరాజ్ మీడియాకు తెలిపారు. నిన్న ఫోన్ చేసి నన్ను యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడని ఫోన్ ద్వారా చెప్పాడని దీనికి తాను ధైర్యం చెప్పానని ఇంతలోనే తన సోదరులు శేఖర్ కు ఇలా జరుగుతుందని ఊహించలేదని బాలరాజ్ పేర్కొన్నారు.

### అరాచకాలు ఎక్కువే..

గ్రామంలో భూములకు సంబంధించిన అరాచకాలు యాదయ్య గౌడ్ ఎక్కువగానే ఉన్నాయని తను తప్పులు చేసి మందిపై ఆ తప్పును వేయడం సరికాదని గ్రామ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి తెలిపారు.మీడియాతో ఆయన మాట్లాడుతూ, గ్రామంలో యాదయ్య గౌడ్ అరాచకాల గురించి ఎవరిని అడిగినా చెబుతారని నరేందర్ రెడ్డి తెలిపారు.శేఖర్ చెన్నయ్య అనే ఇద్దరు కలిసి తన వద్దకు వచ్చారని ఇలా యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడు అని చెప్తే తాను పోలీసుల ప్రొటెక్షన్ ఏర్పాటు చేయిస్తానని స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనాలని చెప్పినట్టు తెలిపారు. తన ఫామ్ హౌస్ వద్దకు వచ్చి తనకు వస్తున్న బెదిరింపుల గురించి చెప్పిన విషయం వాస్తవమేనని అయితే దీనిని రాజకీయంగా యాదయ్య గౌడ్ మరోలా చెబుతుండడం తగదని పేర్కొన్నారు. యాదయ్య గౌడ్ గతంలో ఉపసర్పంచ్ గా ఉన్నారని మళ్లీ ఉప సర్పంచ్ గా గెలిచి తన అరాచకాలను అక్రమాలను కొనసాగించేందుకు నిర్ణయించుకున్నాడని అందుకే శేఖర్ అడ్డు తొలగించుకుంటే సునయాసంగా గెలిచి తను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని పథకం ప్రకారం శేఖర్ చావుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమయ్యాడని నరేందర్ రెడ్డి మీడియాకు తెలిపారు.

### శేఖర్ నాతో చెప్పాడు..

శేఖర్ నాతో వచ్చి తన బాధ పంచుకున్నాడు తనను గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ మరికొంతమంది అనుచరులు బెదిరిస్తున్నారని చెప్పడంతో తాను అతని వద్దకు వెళ్లి ఏం భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పినట్లు గ్రామానికి చెందిన చెన్నయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ,తనకు ఎవరితో శత్రుత్వం లేదని తాను ఇతర విషయాలు చెప్పాల్సిన అవసరం లేదని ఉన్న వాస్తవం చెబుతానని చెన్నయ్య స్పష్టం చేశారు.శేఖర్ యాదయ్య బెదిరింపుల గురించి చెప్పాడని పేర్కొన్నారు.తానే అతనిని బైక్ పై ఎక్కించుకొని నరేందర్ రెడ్డి పటేల్ వద్దకు వెళ్లానని అక్కడ బెదిరింపుల గురించి ప్రస్తావించగా నరేందర్ రెడ్డి ధైర్యం ఇచ్చి పోలీసులను ఆశ్రయిద్దాం రేపు రమ్మని చెప్పాడని ఆ తర్వాత తాము వెళ్ళిపోయామని శేఖర్ ఏమయ్యాడో గ్రామంలో మరుసటి రోజు ఏం జరిగిందో తెలియదని పేర్కొన్నారు.ఎవరు చేసినా తప్పు తప్పేనని యాదయ్య గౌడ్ బెదిరింపుల వల్లే శేఖర్ చనిపోయాడని చెన్నయ్య మీడియాకు తెలిపారు.

# ఊరికి రా చిన్నా.. నీ వెనుక నేనున్నా..

**- మన బ్రతుకులు ఇంతే.. బాగుపడనివ్వరు.. వద్దంటే వదిలేద్దాం.. ఊరికి వచ్చేయ్..**

**- రాజకీయమే బ్రతుకు కాదు.. ట్రాక్టర్ నడుపుకుందాం.. ఆవుల శేఖర్ తో ఫోన్లో అన్న బాలరాజ్ చివరి మాటలు..**

**- యాదన్న హైదరాబాద్ కు పంపించాడా, బెదిరించారా అనే ప్రశ్నకు లేదన్న శేఖర్ సమాధానం**

### గుండెలు పిండేస్తున్న ఆడియో..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఎవరు ఎన్ని నీతులు చెప్పినా.. పార్టీలు యువశక్తి రావాలంటూ ఢంకా బజాయించినా రాజకీయాల్లోకి రావాలంటే యువ శక్తి సరిపోదు.. డబ్బు కావాలి.. ఎదురు తిరిగే శక్తి కావాలి.. బెదిరింపులను ఎదుర్కొనే ధైర్యం కావాలి.. అవి లేకుంటే జీవితం విషాదమే అవుతుంది.. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలోని నాలుగో వార్డ్ నుంచి బిజెపి మద్దతుతో రంగంలోకి దిగిన ఆవ శేఖర్. 24 ఏళ్ల యువకుడు ఆసక్తిగా వార్డు సభ్యుడు కావాలని రంగంలోకి దిగాడు. కానీ వత్తిడి తట్టుకోలేక అజ్ఞాతంలోకి వెళ్లిపోయి ఆపై అనుమానాస్పద స్థితిలో మృతదేహంగా మారాడు. అయితే అతడు అజ్ఞాతంలో ఉన్నప్పుడు సోదరుడు బాలరాజు ఫోను చేసి మాట్లాడిన తీరు ఆడియో రికార్డ్ రూపంలో వింటే గుండెలను పిండేస్తుంది. రాజకీయాలు పెద్దవాళ్లకే తప్ప పేదవాళ్లకు కాదని ఇక్కడ స్పష్టమైపోతుంది. అంతేకాదు తనను ఎవరు ఏమనలేదన్న విషయం కూడా ప్రధానంగా తన సోదరుడుతో మాట్లాడటం కూడా స్పష్టత చేకూరుతుంది. ఒక్కసారి ఆ ఆడియో సారాంశం చూసినట్లయితే..

### వద్దు చిన్నా వచ్చెయ్..

**బాలరాజు**: నా దగ్గర డబ్బులు ఉంటే నేను రాజకీయాల్లో పోటీ చేసే వాడిని.. నువ్వు దిగావు.. కానీ ఎందుకు భయపడుతున్నావ్.. ఎక్కడున్నావ్..
**శేఖర్:** హైదరాబాదులో
**బాలరాజు:** అక్కడికి ఎందుకు వెళ్లావు.. నీ వెంట ఎవరున్నారు..
**చిన్న:** ఒక్కడినే ఉన్నాను..




**బాలరాజు:** ఒక్కడివే అక్కడ ఏం చేస్తున్నావ్.. ఊరికి వచ్చేయ్.. ఎవరికి భయపడకు.. యాదన్న నీతో ఏమైనా మాట్లాడాడా..అవసరమైతే కాంప్రమైజ్ అవుదాం.. పోటీ విరమించుకుందాం.. మన బ్రతుకులు ఇంతే అని సరిపెట్టుకుందాం.. ఎప్పుడు వస్తావు..
**శేఖర్:** మౌనం
**బాలరాజు:** ఎందుకలా చేస్తున్నావ్.. నువ్వు ఒక్కడివి వెళ్లలేదు.. నీ వెంట ఎవరో ఉన్నారు.. అబద్ధం చెప్పకు శేఖర్.. ఊరికి వచ్చేయ్..
**శేఖర్**: మౌనం
**బాలరాజు:** రమేష్ అన్నతో మేము మాట్లాడాం.. కాంప్రమైజ్ అవుదాం.. ఎన్నికలే బ్రతుకు కాదు.. ట్రాక్టర్ నడుపుకొని బతుకుదాం.. వచ్చేయ్..
**శేఖర్:** ఊళ్లో నన్ను బ్లేమ్ చేస్తున్నారు.. ఏమేమో అంటున్నారు..
**బాలరాజు:** దీనితోనే మనకు బ్రతుకు కాదు.. ట్రాక్టర్ నడుపుకుందాం.. ఎక్కడున్నావు చెప్పు.. అవసరమైతే నేనే వస్తాను.. బాధపడకుండా ఊర్లోకి రా.. నీతో పాటు ఎవరో ఉన్నారు.. నాకు చెప్పడం లేదు.. దాస్తున్నావు.. ఎప్పుడొస్తావు చెప్పు..
**శేఖర్:** రేపు పొద్దున్నే వస్తా..
**బాలరాజు:** వచ్చేయ్..

### ఆవేదన నిండిన స్వరాలు..

**బాలరాజు:** యాదయ్య నిన్ను హైదరాబాద్ పంపించిండా
**శేఖర్:** లేదన్నా నేనే వెళ్ళినా అన్నా రేపు రా అన్న మాట్లాడదాం..

ఈ ఆడియో మొత్తంలో అన్నదమ్ముల ఇద్దరి హృదయాల్లోనూ పూర్తిస్థాయిలో ఆవేదన కనిపిస్తుంది. అదేవిధంగా గ్రామంలో యాదయ్య గౌడ్ అంశాన్ని వివాదాస్పదంగా ప్రస్తావిస్తున్న సమయంలో ఈ ఆడియో కీలకంగా మారనుంది.
అతడు స్వయంగా ఎవరి ఒత్తిడి లేనట్టు చెప్పడం తనను ఎవరు హైదరాబాద్ వెళ్ళమని చెప్పలేదు అని చెప్పడం నాటి విషయాలు కీలకంగా ఉన్నాయి.ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించేందుకు రంగంలోనికి దిగినప్పటికీ ఎవరో వీరిపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నట్లు ఇక్కడ ప్రచారం జరుగుతుండడం, ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులను బుజ్జగించి ఉపసంహరింప చేయడం సర్వసాధారణమే.కానీ పట్టుబట్టి బెదిరించి ఓ వ్యక్తిని విరమింపజేయాలనుకోవడం తప్పు.కానీ ఇక్కడ రాజకీయం తప్ప మరొకటి లేదన్నది ఈ ఆడియో ద్వారా కొంత స్పష్టం అవుతుంది.ఎన్నికల్లో నిలబడాలని కోటి ఆశలతో వచ్చిన ఓ యువకుడిని పొట్టన పెట్టుకున్నారని అందరూ అంటున్నారు.ఏది ఏమైనా ఉత్సాహంతో రాజకీయాల వైపు వచ్చిన ఓ యువకుడు తొలి అడుగులోనే తన ప్రాణాలను కోల్పోవడం ఈ ఎన్నికలకు మచ్చ తెచ్చే విషాదం.

# వైకల్యాన్ని జయించేది మానసిక చైతన్యమే..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు.. - విత్యాలలో దివ్యాంగునికి సత్కారం..**

**దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం.. - టిడిపి హయాంలో వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అంగవైకల్యం ఉన్న వ్యక్తుల్లో మానసిక ధైర్యాన్ని నింపి, చైతన్యం తీసుకువచ్చే దిశగా ప్రతి ఒక్కరు అడుగు ముందుకు వేయాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఫరూక్ నగర్ మండలం విట్యాల గ్రామంలో దివ్యాంగుడైన టిడిపి నాయకుడు,మాజీ సర్పంచ్ అంజయ్య కుమారుడు రాఘవేందర్ ను దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆయన ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, తెలుగుదేశం హయాంలోనే దేశంలోనే ప్రప్రథమంగా మూగ బదిరులు అయిన విద్యార్థుల కోసం 11 ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో తెలంగాణ ప్రాంతాలలో అందుగుల మహబూబ్ నగర్ కరీంనగర్ లలో,అలాగే ఆంధ్ర ప్రాంతంలో విశాఖపట్నం హిందూపురం విజయనగరం ప్రాంతాలలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇక బాలికల కోసం ప్రత్యేకంగా కరీంనగర్ మిర్యాలగూడ బాపట్ల ఒంగోలు విజయనగరం ప్రాంతాలలో పాఠశాలలు



ఏర్పాటు చేశామన్నారు. వికలాంగులను వివాహం చేసుకున్న వారికి 3000 చొప్పున ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడం జరిగిందని దీనివల్ల 15 వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. అంగవైకల్యం ఉన్న వారిని చులకనగా చూడకూడదని ప్రపంచంలో సకల జీవులకు వెలుగును ఇచ్చే సూర్య భగవానుడి రథసారథి అనూరుడు కూడా రెండు కాళ్లు లేని వాడేనని గుర్తు చేశారు. జనకమహారాజు కొలువులో పండితులను ఓడించిన ఏకపాదుని కుమారుడు అష్టవక్రుడు కూడా అంగవైకల్యంతోనే ఉన్నాడని గుర్తు చేశారు.వికలాంగులు దివ్యాంగులలో చైతన్యం తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించగలరని అన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నేరుగా వికలాంగుల ఇంటికి వెళ్లి ధ్రువపత్రాలు అందించారని పెన్షన్లు ఇచ్చారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తిరుపతిలో అంగవైకల్యం ఉన్న వారి శ్రేయస్సు కోసం బర్డ్ ఆసుపత్రి ప్రారంభించారని గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ హయాంలో వికలాంగులకు ఎంతో మేలు జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బుధవారం రోజు వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించి,బిపి, షుగర్,కంటి అలాగే సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను అందించారు.ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి తక్షణమే ముందుకు వచ్చినందుకు కామినేని ఆసుపత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సాధ్యం చేయడంలో విలువైన సహాయాన్ని అందించిన వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు శంకర్ అదేవిధంగా ప్రకాష్ యాదవ్,సతీష్ గౌడ్, లయన్స్ క్లబ్ వనస్థలిపురం కృష్ణ, కిషోర్,కామేనేని హాస్పిటల్ శ్రీధర్,నరేష్ గౌడ్,కుంచా సాయికిరణ్ గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ కార్యక్రమాన్ని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ మరియు ఎంవైజి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.



# చండీ హెూమంలో పాల్గొన్న ప్రముఖ హెూమియోపతి డాక్టర్ దండెపు బస్వా నందం





**ప్రజావినికిడి,(సంగారెడ్డి):ప్రతినిధి, డిసెంబర్3,**
సంగారెడ్డి జిల్లా జరా సంఘం మండలం లోని బర్దిపూర్ గ్రామం లో గల దత్తగిరి ఆశ్రమం లో దత్తాత్రేయ జయంతి సందర్భంగా మూడు రోజులు దత్తగిరి మహారాజు అలాగే సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యం లో వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి డాక్టర్ దండేపు బస్వా నందం ప్రముఖ హెూమియోపతి క్లినిక్ వైద్యులు మొదటి రోజు కార్యక్రమానికి విచ్చేసి చండీ హెూమంలో పాల్గొని దేవుని యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా దండేపు జయంతి,దండేపు భవాని,అనూషలు పాల్గొన్నారు.

# మరింతగా క్షీణించిన రూపాయి

ముంబై, **డిసెంబర్ 3** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# మున్సిపాలిటీలో ఖజానా ఖాళీ..

## విలీన కొత్త మున్సిపాలిటీలలో ఖజానా ఖాళీ చేస్తున్న కమిషనర్లు..







- పెద్ద కాంట్రాక్టర్లకే చెక్కులు చిన్న కాంట్రాక్టర్లను వదిలి వేస్తున్న కమిషనర్లు..
- ముడుపులు ఇచ్చుకో కాంట్రాక్టు బిల్లుల చెక్కు పుచ్చుకో అన్నట్టు కమిషనర్ల వ్యవహారం..
- పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను అనుకూలమైన కాంట్రాక్టర్లకు చెక్కుల పంపిణీ మిగతా కాంట్రాక్టర్లను గాలికి వదిలేసిన కమిషనర్లు..
-మున్సిపల్ శాఖలో అవినీతి అక్రమాలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
-మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? నిద్రపోతున్నారా.?

మున్సిపల్ శాఖలో అధికారులు ఎంత దోచుకుంటే అంతే, దోచుకున్నోడికి దోచుకున్నంత చోద్యం చూస్తున్న రేవంత్ ప్రభుత్వం..

**ప్రజావినికిడి, (పిర్జాదిగూడ):**

ప్రభుత్వ అధికారులకు చిన్న అవకాశం వచ్చిన అవినీతి అక్రమాలు చేయడానికి అస్సలు వెనుకాడరు అన్నట్లుగా మారింది నగర శివారులలో ఉన్న మున్సిపాలిటీల పరిస్థితి గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపాలిటీలు విలీనం చేయడంతో కమిషనర్లు అధికారులు ఇక దొరికినంత దోచుకో అన్నట్లుగా ఒక్కొక్క సెక్షన్లో ఒక్కో తరహా దోపిడీకి తెగబడ్డారు. అందులో కూడా ఎవరు ఎక్కువ కమిషన్ ఇస్తే వారికి టక్కున పనిచేసి పెట్టేస్తున్నారు.పెండింగ్ బిల్లులు ఉన్న కాంట్రాక్టర్లను పిలిచి మరి కమిషన్ రేట్లు మాట్లాడుకొని నిధులు టకటక ఇచ్చేస్తున్నారని ప్రజలు ఆలోచిస్తున్నారు. మరి ఇంకా జరుగుతుంటే మున్సిపల్ శాఖ మంత్రి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడంతో దొంగల చేతికి తాళాలు ఇచ్చినట్లుగా మారింది మున్సిపల్ శాఖ వ్యవహారం.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో కొత్తగా విలీనమైనటువంటి మున్సిపాలిటీలలో ఖజానా కాళీ చేస్తున్న కమీషనర్లు పట్టించుకోని ప్రభుత్వం అంటూ ప్రజలు మండిపడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్లో కొత్తగా విలీనమైనటువంటి మున్సిపాలిటీలలో ఇప్పటివరకు జమ చేసిన నిధులు త్వరగా ఖాళీ చేయాలన్న దురుద్దేశంతో పెద్ద మొత్తంలో ముడుపులు ఇచ్చుకో చెక్కులు పుచ్చుకో అన్నట్టు కమిషనర్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉన్నటువంటి బిల్లులు రాని కాంట్రాక్టర్లు ఆవేదనకు గురి అవుతున్నామని తెలిపారు. ముడుపులు ఎక్కువ ఇచ్చిన వారికి త్వరగా చెక్కులు ఇస్తున్నారని విలీనం చేసుకున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వం నిధులు ఉన్న ఖజానాను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారో అర్థం కావట్లేదు అని సదరు కాంట్రాక్టర్లు అన్నారు.పెద్దపెద్ద కాంట్రాక్టులు చేసేవారికి త్వరగా బిల్లులు ఇస్తున్నారని పెద్ద మొత్తంలో ముడుపులు వచ్చేటట్లు చూస్తున్న కాంట్రాక్టర్లకు చెక్కులు పాత తేదీలలో ఇస్తున్నారని ముడుపులు ఇవ్వని కాంట్రాక్టర్లకు చెక్కులు ఇవ్వడం లేదంటూ ఆవేదన చెందుతున్నామని తెలిపారు.శివారు మున్సిపాలిటీలలో అకౌంటు ఫ్రీజింగ్ చేయకపోవడంతో ఉన్నటువంటి నిధులను పక్కదోవ పట్టిస్తూ కాంట్రాక్టర్ల నుండి పెద్ద మొత్తంలో మూడుకులు తీసుకుంటున్నారని బోడుప్పల్,నాగారం, పీర్జాదిగూడ ఘట్కేసర్ కొంపెల్లి దుండిగల్ నిజాంపేట్ తదితర విలీన మున్సిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. కమిషనర్లు వాళ్లు చెబితే వినే వాళ్ళకి చెక్కులు ఇస్తున్నారు. తప్ప మిగతా కాంట్రాక్టర్లకు ఇవ్వడం లేదంటూ పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో విలీనం అయినటువంటి మున్సిపాలిటీలలో ఉన్నటువంటి నిధులు పక్కదోవ పట్టకుండా నిధులను ఫ్రీజింగ్ చేసి సక్రమమైన పద్ధతిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ కాంట్రాక్టర్లు తెలిపారు. అప్పులు తెచ్చి, ప్లాట్లు, బంగారం కుదరపెట్టి అభివృద్ధి పనులు కష్టపడి చేస్తుంటే అధికారులు మాత్రం వాళ్లకు నచ్చిన కాంట్రాక్టర్లకే పెద్ద మొత్తంలో చెక్కులు పంపిణీ చేస్తూ పెద్ద మొత్తంలో ముడుపులు దండుకుంటున్నారని స్థానిక కాంట్రాక్టర్లు అన్నారు.విలీన మున్సిపాలిటీలలో ఉన్నటువంటి నిధులను వెంటనే ఫ్రీజింగ్ చేసి సదరు కాంట్రాక్టర్లకు క్రమ పద్ధతిలో బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు ప్రభుత్వమును ఉన్నతాధికారులను కోరారు.

## వెంటనే అకౌంట్లను ఆపేయండి

నగర శివారులో ఉన్న 27 మున్సిపాలిటీలలో భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి పాత తేదీలు వేసి చెక్కులు మంజూరు చేస్తున్నారు కాబట్టి వెంటనే వాటికి సంబంధించిన అకౌంట్లను ఆపివేయాలని కొంతమంది కాంట్రాక్టర్లు కోరుతున్నారు ఇదే అతనుగా అధికారులు భారీగా లంచాలు తీసుకొని అక్రమ మార్గంలో కొంతమంది కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారని కాబట్టి రేవంత్ సర్కార్ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి అకౌంట్లను ఫ్రీజ్ చేయాలని కోరుతున్నారు.

# అయ్యవారిపల్లి సర్పంచుకు అండగా నిలబడతా

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"


ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికైన జి.గోపాల్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే

అయ్యవారిపల్లి గ్రామస్తులకు ఆయా పార్టీల నాయకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

అయ్యవారిపల్లి బ్రిడ్జిని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రుణపడి ఉంటానని గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు

అయ్యవారిపల్లి గ్రామస్తులకు ఆయా పార్టీల నాయకులకు కృతజ్ఞతలు






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గ్రామ అభివృద్ధి సంకల్పంగా భావించి రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జి గోపాల్ రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకోవడం పట్ల గ్రామస్తులకు నాయకులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు తెలిపారు. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జి.గోపాల్ రెడ్డి బుధవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం ఒకరే బరిలో ఉండడంతో సర్పంచ్ గా ప్రకటించారు.దీంతో సర్పంచ్ గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా అయ్యవారిపల్లి గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి స్వీట్ తినిపించారు. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అయ్యవారిపల్లి గ్రామానికి ప్రధాన సమస్యగా మిగిలిన వంతెన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తానని సర్పంచ్ గోపాల్ రెడ్డికి తాను అండగా నిలబడతానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు.గ్రామంలో అభివృద్ధి కోసమే పార్టీలకు అతీతంగా ఎన్నికలు లేకుండా సర్పంచ్ అభ్యర్థిని ఎనుకునేందుకు సహకరించిన అన్ని వర్గాలకు గ్రామస్తులకు పార్టీ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.పనిచేసే అభ్యర్థిని ఎన్నుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మరో మూడు నుండి ఆరు నెలల లోపు వంతెన నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతానని సర్పంచ్ గోపాల్ రెడ్డికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**ఎమ్మెల్యే శంకర్, అయ్యవారిపల్లి గ్రామస్తులకు రుణపడి ఉంటా**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా ఎల్లవేళలా రుణపడి ఉంటాను అని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఎంతో నమ్మకంతో తనపై విశ్వాసంతో గ్రామ పెద్దలు ఇతర పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించి ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ పై నమ్మకంతో తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు వారికి రుణపడి ఉంటానని తెలిపారు. అయ్యవారిపల్లి గ్రామ వాగుపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకర్ ఎంతో పెద్ద మనసుతో ఒప్పుకోవడం త్వరలోనే వాటి పనులను పూర్తి చేస్తానని ఈ శుభ సందర్భంగా చెప్పడం తనకు దక్కిన మొదటి గౌరవంగా భావిస్తానని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆశీస్సులతో ముందుకు సాగుతానని గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి,చెంది తిరుపతిరెడ్డి బాలరాజు గౌడ్ భగవాన్ దాసు, మహబూబ్, అయ్యవారిపల్లి గ్రామ నాయకులు అంజన్ రెడ్డి,భరత్ సింహారెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఏదిర మంజుల, నరసింహారెడ్డి, లక్ష్మయ్య,రుస్తుమ్ నరసింహులు, చంద్రమౌళి, ఆంజనేయ,రాజ్ కుమార్,లింగం,ప్రసాద్ గ్రామాల నుండి భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత చారి ఆశయ సాధన కృషి చేయాలి..

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త..**




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఉద్యమ కారుడు శ్రీకాంత చారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టి పి సి సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.తుదిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు శల్వ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర నగర్ ఎన్నికలో నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన భరత సింహారెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో ఇటీవల నిర్వహించిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గణ విజయంతో కాలనీ అధ్యక్షులుగా విజయం సాధించిన బాసుపల్లి నాగదీప్ గౌడ్ కు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి.మనోహర్ కి.ట్రెజరర్గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. జ్ఞానేశ్వర్ గౌడ్ కి మరియు వారి ప్యానెల్ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, కాలనీలోని సమస్యలను వేగంగా పరిష్కరించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి..ఈ కార్యక్రమం లో రాజాసింగ్,వినోద్ కుమార్ గౌడ్,సర్దార్,శంకర్,ఐలయ్య,అశోక్,శ్రీనివాస్,జీవన్ గౌడ్,సురేందర్ రెడ్డి,శేఖర్,సందీప్ రెడ్డి,చాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

**:బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి వివేకానంద్**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
131- కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్,సలహాదారులు చంద్ర గౌడ్,సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రాజేశ్వర్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవా సంఘం లోగో వెబ్ సైట్ ను ఆవిష్కరించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి..



**(తాడేపల్లి): డిసెంబర్ 3ప్రజావినికిడి,**విజయవాడ తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ సేవా సంఘం లోగో అలాగే వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ అందరిని శాలువాతో సత్కరించి వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వైఎస్ఆర్సిపినాయకులుసాతాలగోపాల్,పి. రామచంద్రారెడ్డి,వెంకట్ రెడ్డి,వెంకటస్వామి రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రంగారెడ్డి,రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

### కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన

**న్యూఢిల్లీ,డిసెంబరు3:** కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు. పార్లమెంటు ఆవరణలోకి కుక్కలు రాకూడదనే నిషేధం ఏదీ లేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ఒకసారి ఎద్దులబండిపై వచ్చారని గుర్తుచేశారు.

## ఢిల్లీ వెళ్లిన డిప్యూటీ సిఎం డికె

### నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు



**బెంగళూరు,డిసెంబరు3 :** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వ్యవహారంపై ముందుగా కలిసి చర్చించుకోండంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచించడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల పరస్పరం బ్రేక్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇచ్చిపుచ్చుకోవడం జరిగాయి. ఇరువురు నేతలూ మీడియా ముందుకు వచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరడం ఆసక్తికరమైంది. అయితే ఇదెలాంటి రాజకీయ పర్యటన కాదని బెంగళూరులో మీడియాకు డీకే తెలిపారు. ఢిల్లీలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరవుతున్నాననీ, రెండు మీటింగ్‌లు కూడా ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్ చోరీ'పై ఈనెల 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ర్యాలీ ఏర్పాట్లను కూడా తాను చూసుకోవాల్సి ఉందని చెప్పారు. కాగా సీఎం సిద్దారామయ్యతో పాల్గొనాల్సిన ఒక కార్యక్రమం కోసం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఉదయం మంగళూరు వచ్చారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే మద్దతుదారులు ఈ సందర్భంగా 'డీకే-డీకే' అంటూ నినాదాలు చేశారు. దీనిపై డీకేను మీడియా ప్రశ్నించినప్పుడు, కొందరు మోదీ-మోదీ అంటూ నినాదాలు చేస్తారని, మరికొందరు డీకే-డీకే అని, ఇంకొందరు రాహుల్-రాహుల్ అని, సిద్ధు-సిద్ధు అని నినాదాలు చేస్తుంటారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. జనం తమ ప్రేమాభిమానాలను చాటుకోవడం సహజమేనని తెలిపారు. మంగళూరులో కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య సైతం.. అధిష్ఠానం పిలిస్తే ఢిల్లీకి వెళ్తానని చెప్పారు.

------

## చెన్నైలో అఖండ-2 ప్రచారంలో బాలయ్య

### తమిళనాడు జన్మభూమి అంటూ వ్యాఖ్య

**చెన్నై,డిసెంబరు3 :** తన కొత్త సినిమా 'అఖండ 2' ప్రచారంలో భాగంగా ప్రముఖ నటుడు బాలకృష్ణ చెన్నై వెళ్లారు. అక్కడ నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ తన జన్మభూమి అని చెప్పిన ఆయన.. తెలంగాణను తన కర్మభూమిగా, ఆంధ్రప్రదేశ్ ఆత్మభూమిగా పేర్కొన్నారు. మద్రాస్‌లో తాను గడిపిన జీవితాన్ని, తమిళ దివంగత నటులను గుర్తుచేసుకున్నారు. చిత్రసీమకు వచ్చి 50 ఏళ్లు పూర్తవడం, ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండటం గర్వంగా ఉందన్నారు. వరుసగా నాలుగు చిత్రాలు (అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ హిట్లు కొట్టానని, 'అఖండ 2' ఆ జాబితాలో చేరనుందని నమ్మకంగా చెప్పారు. రొటీన్ చిత్రాల్లో నటించడం ఇష్టం లేదన్నారు. 'అఖండ 2' పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 5న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ముంబయి, చిక్కబళ్లాపుర (కర్ణాటక), హైదరాబాద్, విశాఖపట్నంలో వేడుకలు నిర్వహించిన చిత్ర బృందం.. తాజాగా చెన్నై వెళ్లింది. మరోవైపు, బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన 'అఖండ 2' టీమ్ ఇంటర్వ్యూ విడుదలైంది. పలు వీడియోలు క్లిప్పింగ్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. హిందీలోనూ బాలకృష్ణ అన్‌స్టాపబుల్ అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మహా కుంభమేళాలో చేసిన షూటింగ్‌ను దర్శకుడు బోయపాటి శ్రీను గుర్తుచేసుకున్నారు. కొన్ని సన్నివేశాలు 2 కోట్ల భక్తుల మధ్య దాదాపు 10 గంటలపాటు నీటిలో షూట్ చేశామని తెలిపారు.

# బేగంపేట సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు..

### రాజకీయ నాయకుల పేరుతో అక్రమ నిర్మాణాలు..

**నోటీసులు ఇవ్వకుండా మేనేజ్ చేస్తున్న చైన్ మెన్ లు..**

**సెక్షన్ ఆఫీసర్ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలూకుతున్నారా.?**

**అక్రమ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోరా..?**

**జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నా కార్పొరేటర్ల మౌనం ఎందుకు..?**




**హైదర్ బస్తీలో అక్రమ నిర్మాణం**

**ప్రజావినికిడి (సికింద్రాబాద్):** బేగంపేట సర్కిల్ పరిధి లోని డివిజన్లలో రాజకీయ నాయకుల కనుసైగల్లో భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని ఫిర్యాదు చేసిన కేవలం నోటీసులు ఇస్తున్నారే తప్ప వాటి పై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, అలా కాదంటే సీజింగ్ బోర్డులను ఏర్పాటు చేసి ఆ బిల్డింగ్ సీజింగ్ చేసాము అని చెప్పుకుంటున్నారు. సీజింగ్ చేసిన తర్వాత పనులు నిర్వహిస్తున్న ఆ పనులను ఎందుకని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆపకుండా కాలయాపన చేస్తున్నారని సీజ్ పేరుతో భారీగా లంచాలు తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీజింగ్ బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టకుండా కాలయాపన చేయడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని స్థానికులు గుసగుసలాడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సీజింగ్ చేసిన బోర్డును సైతం అక్రమార్కులు తొలగించి పనులను నిర్వహిస్తున్నారు అంటే ఆ నిర్మాణదారుడు కి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా.? రాజకీయ నాయకులు అండదండలు ఉన్నప్పుడు ప్రభుత్వ జీవోలు ఎందుకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం ఎందుకు నోటీసులు ఇవ్వడం ఎందుకు సీజింగ్ చేయడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

బేగంపేట సర్కిల్ అక్రమ నిర్మాణాలకు పుట్టినిల్లుగా మార్చేశారు అవినీతి అధికారులు. టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రోత్సాహంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బేగంపేట సర్కిల్ పరిధిలో ఏసీపీ ఇంజ శ్రీనివాస్ కొత్తగా విధులలో చేరారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై తనకు పూర్తి అవగాహన లేని కారణంగా ఈ అక్రమ నిర్మాణాలు సెక్షన్ ఆఫీసర్,చైన్ మేన్ల కనుసైగల్లోనే జరుగుతున్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. బన్సీలాల్ పేట్ డివిజన్ లోని హైదర్ బస్తి నందు పక్కింటి నెంబర్ 5-2-352/ ఎ భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే అధికారులు ఎందుకు సీజ్ చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు లంచాలు అందాయా అందుకోసమే ఓ రాజకీయ నాయకుడి పేరు చెప్పి ఇలా తప్పించుకుంటున్నారని రాజకీయ నాయకుని పేరు చెప్తే వదిలేయాలా మున్సిపల్ చట్టంలో ఎన్నో సెక్షన్లో ఇలా ఉందో తెలపాలని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం ఉన్న వృధా తప్ప ఎందుకు పనికిరాదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భవిష్యత్తులో హైదరాబాద్ లో నివసించడం గగనతరంగా మారుతది.

## ఇకపై అన్ని రకాల పాన్ మసాలా ప్యాకెట్లపై ధర ముద్రించడం తప్పనిసరి

**ఇప్పటివరకు ఉన్న చిన్న ప్యాకెట్ల మినహాయింపు రద్దు**

**2026 ఫిబ్రవరి 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి**

**పన్నుల వసూలు, వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఈ మార్పు**



**డిసెంబర్ 3ప్రజావినికిడి,**

పాన్ మసాలా ప్యాకెట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్యాకెట్ పరిమాణం, బరువుతో సంబంధం లేకుండా ప్రతి పాన్ మసాలా ప్యాకెట్‌పై రిటైల్ అమ్మకం ధర ను తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రెండవ (సవరణ) నిబంధనలు, 2025'ను అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటివరకు 10 గ్రాములు లేదా అంతకంటే తక్కువ బరువున్న చిన్న ప్యాకెట్లకు ధర ముద్రణ నుంచి మినహాయింపు ఉండేది. తాజా సవరణతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో అన్ని రకాల ప్యాకెట్లపై ఎమ్మార్పీతో పాటు ఇతర చట్టబద్ధమైన ప్రకటనలన్నీ ముద్రించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వెనుక రెండు ప్రధాన కారణాలున్నాయని కేంద్రం తెలిపింది. మొదటిది, వినియోగదారుల హక్కుల పరిరక్షణ. ప్యాకెట్ ఎంత చిన్నదైనా దానిపై ధర స్పష్టంగా ఉండటం వల్ల, కొనుగోలుదారులు మోసపోకుండా సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలవుతుంది. రెండవది, జీఎస్టీ వసూళ్లను సులభతరం చేయడం. ఎమ్మార్పీ ఆధారిత పన్నుల విధానం సక్రమంగా అమలు కావడానికి, పన్నుల లెక్కింపు, వసూళ్లు పారదర్శకంగా జరగడానికి ఇది దోహదపడుతుందని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా పరిహార సెస్ కూడా విధిస్తున్నారు. ఈ అధిక పన్నులను కొనసాగించేందుకు జీఎస్టీ పరిహార సెస్‌ను ఎక్సైజ్ లెవీతో భర్తీ చేసేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో బిల్లులు ప్రవేశపెట్టనున్నారు.

## ఆటోలో అనుమానాస్పదంగా ఇద్దరు మృతదేహాలు

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**హైదరాబాద్,డిసెంబర్3:** నగరంలోని చాంద్రాయణగుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం కలకలం రేపింది. రోమన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడంతోనే వారు మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. అక్కడ మూడు సిరంజీలు లభ్యమయ్యాయి. మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ సాయం తో ఆధారాలు సేకరించారు. అక్కడ మూడు సిరంజీలు లభించాయి. దీంతో అధిక మోతాదులోడ్రగ్స్ తీసుకోవడంతోనే వారు చనిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మిన్ బాష.



**యాలాల.డిసెంబర్ 3ప్రజావినికిడి,.** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని కమలాపూర్, క్లస్టర్ లలో నామినేషన్ల విత్ డ్రా ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాపూర్ క్లస్టర్ లో గల కమాల్పూర్ , విశ్వనాథ్ పూర్, రాఘవ పూర్ గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారులు పరిశీలకుల దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా అధికారులతో రిటర్నింగ్ అధికారుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికీ ఏకగ్రీవం అని ప్రకటించకుండా నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు నడుచుకోవాలని సూచించారు. నామినేషన్ల విత్ డ్రా ప్రక్రియ పరిశీలనలో యాలాల ఎంపిడిఓ శ్రీనిజ, రిటర్నింగ్ అధికారులు శ్వేత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.


# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్టీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.



# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు

**స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.**





# ఐఎండీబీ 2025 పాప్యులర్ స్టార్స్

## : జాబితాలో టాలీవుడ్‌కు నిరాశ.. టాప్‌లో బాలీవుడ్ కుర్రాళ్లు!




సినిమా రేటింగ్స్, రివ్యూలకు అత్యంత ప్రామాణిక వేదికగా భావించే ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండీబీ) ఈ ఏడాదికి గాను మోస్ట్ పాప్యులర్ భారతీయ తారల జాబితాను విడుదల చేసింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విడుదలైన ఈ లిస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ జాబితాలో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఒక్క నటుడికి కూడా స్థానం లభించకపోవడం గమనార్హం.ఐఎండీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ ఏడాది పాప్యులర్ స్టార్స్ జాబితాలో 'సైయారా' సినిమాతో విజయం అందుకున్న బాలీవుడ్ యువ నటులు అహన్ పాండే, అనిత్ పడ్డా వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 'కూలీ' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 'హోమ్ బౌండ్' సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగో స్థానంలో, 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ఫేమ్ లక్ష్య ఐదో స్థానంలో నిలిచారు. ఇక దక్షిణాది నుంచి రష్మిక మందన్న ఆరో స్థానంలో నిలవగా, 'లోక' చిత్రంతో ఆకట్టుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'ధడక్' సినిమా నటనకు గాను తృప్తి డిమ్రీ ఎనిమిదో స్థానం, రుక్మిణి వసంత్ తొమ్మిదో స్థానం, కన్నడ నటుడు రిషబ్ శెట్టి పదో స్థానంలో నిలిచారు.




# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది.పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు అయింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613